# 3

# ప్రేమ మరియు విధేయత

## (యోహాను 14)

*"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" (15 వచనం).*

ఆయన వెడలిపోయిన తర్వాత వారు చేయవలసిన పనులు వివరించి అపొస్తలులకు తిరిగి ఆభయమిచ్చిన తర్వాత, వారు యేసు యెడల చూపిన ప్రేమను గురించి ఆయన జ్ఞాపకము చేశాడు. ముందుగా వారి కొరకు ఆయన ప్రేమను చెప్పాడు. ఆయన ప్రేమ వారికి నిరీక్షణను మరియు కలవరపడిన వారి హృదయములకు వెలుగును యిచ్చింది, ఆయన కొరకు వారి ప్రేమ ఆయన హృదయమునకు సంగీతమునిచ్చింది, లోక రక్షణ కొరకు ఆయన భరించిన భారమును తెలిజేస్తుంది.

మొదటి చూపులో, వారి మధ్య ఉన్న సంభాషణ నేపథ్యంతో కొంత సంబంధం ఉన్న వారి ప్రేమను గురించి ఆయన మాటలు చేర్చబడినట్టు కనిపిస్తాయి. ఏది ఏమైనప్పటికి, ఈ మాటలను చాలా దగ్గరగా మనము చూచేకొద్ది ఆయన వారికి ఏమి నిశ్చయముగా చేయమని తెలియజేశాడో వాటిని వారు ఖచ్చితముగా చేయుటకు వారిని ప్రేమించుటకు ముందు చెప్పిన వాటిని తరువాత చెప్పిన వాటికి సంబంధం కలిగియున్నట్టు మనం చూడగలం.

అంగ్లములో కేవలము తొమ్మిది పదాల్లో (గ్రీకులో ఎనిమిది) అపొస్తలులతో మరియు శిష్యులతో ఆయన బాంధవ్యం మధ్య ప్రేమ మరియు విధేయతకు గల స్థానమును యేసు నొక్కి చెప్పాడు. క్రైస్తవ్యము యొక్క ముఖ్యమైన బోధలలో ఒకటైన దానిని సంక్షిప్త వాక్యములో పొందుపరచి చెప్పారు, పవిత్రమైన, యథార్థమైన ప్రేమతో ఆయనను ప్రేమించాలని మనకు పిలుపునిచ్చాడు.

### పవిత్రమైన

*మనము కలిగియుండవలసిన పవిత్రమైన ప్రేమను చూస్తున్నాము.* ఆయన మాట్లాడుతూ షరతు రూపములోని పదబంధంతో యేసు ఇలా చెప్పాడు, "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొనుదురు" (14:15). అపొస్తలులు మరియు ఆయనను తర్వాత అనుసరించేవారందరు ఆయన పనులు చేయుటకు స్వచ్ఛమైన ప్రేరణతో కూడిన ప్రేమను కల్గియుండాలని కోరాడు.

ఏ విధమైన జీతముపై ఆయన మనలను నియమించలేదని యేసు చెప్పుచున్నాడు. అపొస్తలులను లేఖనములలో చేర్చినందున వారి భవిష్యత్తుకి అపకీర్తి రాదని వారికి తెలియదు. వారి కొరకు ఉంచబడిన హింసను గురించి యేసు హెచ్చరిక వారికి ఇంకను అర్థము కాలేదు లేదా వారి విధేయత మరియు సేవ క్లిష్టపరిస్థితులలో ప్రదర్శిచవలెనని వారికి అవగతము కాలేదు. యేసు యొక్క ప్రతిపాదనలో పరిహారము, బోధ, మరియు బలి అర్పణ లను అధిగమించి, మరియు శిష్యత్వమును ప్రేమ మీద ఉంచాడు. ఆయన కొరకు వారి

హృదయములలో ఉంచిన ప్రేమవలన వారు ఆయన పని చేయాలని వారిని కోరాడు.

### నిశ్చయత్వము

*రెండవదిగా, ఆయన ప్రేమ నిశ్చయతను మనము తెలుసుకుంటాము.* "మీరు గైకొందురు" అని యేసు చెప్పాడు (14:15). యేసు యొక్క అపొస్తలులు మరియు శిష్యులు ప్రేమించిన యెడల ఏమి జరుగునో అనే సందేహాలు వారికి రాలేదు. ప్రేమ ఉంటే వాస్తవమైన పనులు వెంబడిస్తాయి.

మన ప్రభువు భవిష్యత్ కాలంలోని క్రియను ఉపయోగించాడు, హృదయములో ప్రేమ ఉంటే, విధేయత వస్తుందని ఆ క్రియ సూచిస్తుంది. ఎక్కడ ప్రేమ ఉంటుందో, అక్కడ విధేయత ఉంటుంది. యేసును అంగీకరించాలా లేదా అని ప్రేమ వాదించదు. ఎవరు యేసును ప్రేమిస్తారో వారు యేసు చిత్తమును నెరవేర్చుటకు తమ చిత్తమును విడిచిపెట్టుట అత్యున్నత ఆధిక్యతగా భావిస్తారు. అతడు యేసు ఆజ్ఞలు మోసికొనిపోవుటకు భారముగా చూడడు, కానీ దీవెనగా కౌగలించుకొనుటగా చూస్తాడు.

### పట్టుదల

*మూడు, ఈ ప్రేమయొక్క పట్టుదలను మనము చూస్తాము.* "... నా ఆజ్ఞలను గైకొందురు" అని యేసు చెప్పాడు (14:15). దిన దినము వెంబడించు జీవిత విధానమును చూపించాడు. నిజమైన ప్రేమ నియమిత కాలాల్లో మాత్రమే ఉండేదికాదు; అది క్రీస్తు అడుగు జాడల్లో అంతము లేకుండ కొనసాగుతూ ఉంటుంది.

ప్రేమ నిశ్చలమైన లక్షణము కల్గి ఉంటుంది. యేసును అనుసరించుట సెంటిమెంట్ వాదము కాదు; అది ప్రేమమాత్రమే చూపగల లోతైన అంకిత భావమును కల్గియుంటుంది. అది మన సిలువలను ఎత్తుకొని ఆయనను వెంబడించుటను కల్గియుంటుంది. ప్రతిసారి మనలను మనము ఉపేక్షించుకొని, మన సిలువలను ఎత్తుకొని మోసికొనుటకు మనము నిర్ధారించుకుంటాము, మరియు ఆయనను అనుసరించుచుంటే మనము ఎత్తబడతాము (చూడుము మత్తయి 16:24).

### ప్రధాన్యత

*నాలుగవది, ఈ ప్రేమయొక్క ప్రాధాన్యతను మనము గైకొంటాము.* "నా ఆజ్ఞలు" అని యేసు చెప్పాడు (14:15). నిజమైన ప్రేమ ఊహా లేదా అస్పష్టమైనది కాదు; జీవితానికి ఎదురైన అన్నింటిని అది విశ్వసించదు. కాని అది నిర్దిష్టమైనది, అంకితభావముగలది, మరియు వాస్తవికతను కల్గియుంటుంది. యేసును ప్రేమించేవారు దైవికమైన ఆజ్ఞలను మార్గదర్శక నక్షత్రమువలె ఉపయోగించి వారి పనులను పట్టిక చేస్తారు.

### ముగింపు

యేసు మార్గదర్శకాలను ఇచ్చాడు. అపొస్తలులు ఆయన కొరకైన ప్రేమ వలన, మరణము వరకు వారి అన్వేషణను ఆ మార్గదర్శకాలను వారు తీసుకొని వాటిని అనుసరించాలి. మనము ఏమి చేయాలో యేసు చెప్పియున్నాడు, మరియు ఆయన చిత్తమును కొనసాగించుటకు ప్రేమ

మనలను పురికొల్పుతుంది. యేసు అజ్ఞాపిస్తాడు, మరియు ప్రేమ విధేయత చూపుతుంది. యేసు మాట్లడుతాడు, మరియు ప్రేమ భక్తిపూర్వకముగా వింటుంది.

యేసునకు ఏమి కావాలి? ఈ ప్రశ్నకు జవాబు చిన్న వాక్యమైన యోహాను 14:15లో ఉంది. ఆయన పని నిజమైన ఒక గొప్ప సత్యముమీద ఆనుకొనియుంది: ఆయన శిష్యులు ఆయన చిత్తమును చేయుటకు ప్రేమచేత బలవంతము చేయబడ్డారు.

---

*"యేసు క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును. మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చు వారిమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని; దానివలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" (1 యోహాను 5:1–3).*

*"నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందును" (యోహాను 14:21).*

*"యేసు ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకు వచ్చి, వానియొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపనివాడు నా మాటలు గైకొనడు; మీరు వినుచున్న మాట నా మాట కాదు, నన్ను పంపిన తండ్రిదే" (యోహాను 14:23, 24).*